# నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు..

- రాష్ట్ర మంత్రి తుమ్మల
- సారథినగర్ - మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభించిన మంత్రి

3




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

ఆదివారం 08 డిసెంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే తెలంగాణకు ఏడు నవోదయ విద్యాలయాలు




- బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత నామా నాగేశ్వరరావు

2











## క్షేత్ర స్థాయి డాటా సేకరణలో పొరపాట్లు జరగొద్దు...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

4

# బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే తెలంగాణకు ఏడు నవోదయ విద్యాలయాలు

- బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత నామ నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు మంజూరు కావటం బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. తెలంగాణకు 21 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని తాము కోరితే కేంద్రం ఏడు నవోదయ విద్యాలయాలను మాత్రమే మంజూరి చేసిందన్నారు. ఈ మేరకు శనివారం లోక్‌సభ పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపి ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజల సౌకర్యార్థం 2016 సంవత్సరంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని 17వ లోక్‌సభ లో నామ కేంద్ర మంత్రులకు లేఖలు రాయడంతో పాటు పలుమార్లు పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేకించి మాట్లాడటం, ప్రశ్నలు కూడా సంధించిన సందర్భాన్ని మాజీ ఎంపీ నామ గుర్తు చేశారు. నూతన జిల్లాలు ఏర్పాటుకు ముందు రాష్ట్రం లో కేవలం 9 జిల్లాల్లోనే నవోదయ విద్యాలయాలు ఉండేవని మిగిలిన జిల్లాల్లో కూడా నవోదయ విద్యాలయాలు మంజూరు కావాలని ఆ సమయంలోనే సీఎం కేసీఆర్ కూడా ప్రధానికి లేఖ రాశారని నామ గుర్తుచేశారు.




**పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ గళం వినిపించిన నామ**

పార్లమెంట్ కు ఎన్నిక అయిన నాటి నుండే తెలంగాణ గళం వినిపించిన నామ అందులో భాగంగా 2019 లోక్‌సభలో బోధన సిబ్బంది రిజర్వేషన్ బిల్లు-2019 పై చర్చ సందర్భంగా కూడా నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరానని గుర్తు చేశారు. 2022 మార్చిలో నూతనంగా ఏర్పడిన జిల్లాలకు నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొత్త జిల్లాలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇంకా నూతన జిల్లాలలో కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు జరగలేదని అందుకే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం తోపాటుగా ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల, పెద్దపల్లి, వరంగల్ రూరల్, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, సూర్యపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, వికారాబాద్, మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటు కోసం పలుమార్లు కోరడం జరిగిందన్నారు.

**నవోదయ విద్యాలయం ఏర్పాటు ద్వారా వెనుకబడిన ప్రాంతాల విద్యాభివృద్ధి**

ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవోదయ విద్యాలయం ఏర్పాటు వలన రాష్ట్రంలోనే అత్యధిక షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు జనాభా కలిగిన ఈ జిల్లాలో గిరిజనుల అక్షరాస్యత స్థాయి పెరుగుతుందని, అక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం తో పాటు అన్ని వర్గాల విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని నామ పేర్కొన్నారు. అంతే కాకుండా సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అవసరమని, కొత్త విద్యాలయాలతో విద్యారంగ అభివృద్ధి సులభమవుతుందని తెలిపారు. ఈ నవోదయ విద్యాలయాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తెస్తే గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రతిభావంతులైన విద్యార్థులకు పెద్ద ప్రోత్సాహం లభిస్తుందని నామ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మంజూరైన కొత్త ఏడు నవోదయ విద్యాలయాలతో రాష్ట్రంలో వాటి మొత్తం సంఖ్య 16కి చేరిందన్నారు.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి: మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి అత్యున్నత విలువలను అందించిన అంబేద్కర్ గారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి చేసారని, దేశ సమైక్యతకు పునాది వేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. సమాజంలో పేరుకుపోయిన అసమానతలు రూపుమాపేందుకు ఆయన చూపిన చొరవ అమోఘమైనదని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమైందని, తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నూతనంగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేసారు. నేటి యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి అందరం కృషి చేయాలని నామ కోరారు.

## పాల్వంచలో పలు శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పాల్వంచలో జరిగిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ నివాసి ఎరుకుల వెంకటేశ్వర్లు కుమారుని వివాహం సంద ర్భంగా కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాల్వంచ కాంట్రాక్టర్, హమాలీ కాలనీ నివాసి కొరదల శ్రీనివాసరావు కుమార్తె వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వెంగళరావు కాలనీ నివాసి బానోత్ బాలు కుమార్తె వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.నవభారత్ ఎర్రగుంట నివాసి బూర శ్రీనివాస్ కుమార్తె వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాత పాల్వంచ నివాసి యాదా నరసింహారావు నూతన గృహప్రవేశం, సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి నాటికి మద్దులపల్లి మార్కెట్ నిర్మాణం పూర్తి

- మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు
- పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి తో కలిసి పనుల పరిశీలన



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

సంక్రాంతి నాటికి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ నిర్మాణం పూర్తవుతుందని ఆ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి శనివారం మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి ఆదేశాలతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అత్యాధునిక హంగులతో నాణ్యత ప్రమాణాలతో మార్కెట్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. మార్కెట్ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణ పనులపై పూర్తి దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, అంబటి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## ఐ.డి.ఓ.సి నందు ప్రథమ చికిత్స కేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం ఐ.డి.ఓ.సి నందు ప్రథమ చికిత్స కేంద్రమును జిల్లా కలెక్టర్ శ్రీ ముజామిల్ ఖాన్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమములో అడిషనల్ కలెక్టర్, డి.ఎం.హెచ్.ఓ. శ్రీమతి కళావతి బాయి, కలెక్టరేట్ ఏవో శ్రీమతి అరుణ పాల్గొన్నారు. ఉద్యోగుల పట్ల వారి సమస్యల పట్ల తమదైన శైలిలో ఉద్యోగులకు సౌకర్యాలు ఒక్కొక్కటి ఏర్పాటు చేస్తూ ఇప్పుడు ప్రథమ చికిత్స కేంద్రమును ప్రారంభించడం కలెక్టర్ గారిని ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపినారు.

# నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు..

- రాష్ట్ర మంత్రి తుమ్మల
- సారధినగర్ - మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభించిన మంత్రి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, నగర మేయర్ పునుకొల్లు నీరజ లతో కలిసి రూ. 190 లక్షల మునిసిపల్ నిధులతో ఆధునికీకరించిన సారధినగర్–మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజలకు ఉపయోగపడాలని, తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే, రైల్వే అధికారులను కలిసి రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు చేసుకున్నట్లు తెలిపారు. తర్వాతి ప్రభుత్వం లో ఉండగా, నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. తిరిగి గత సంవత్సరం పనులు చేపట్టి, సంవత్సర కాలంలోనే పట్టుబట్టి, సమస్యలు పరిష్కరించి, పనులు పూర్తి చేసుకొని ఉపయోగంలోకి తెచ్చుకున్నామన్నారు. నగర ప్రజలే కాక, జిల్లా ప్రజలకు వెలుగుమట్ల పార్క్ ఒక మంచి సందర్శన స్థలంగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టామని అన్నారు. నగరానికి దగ్గర్లో 500 ఎకరాల స్థలం దొరకడం జిల్లా ప్రజల అదృష్టమని తెలిపారు. ఖమ్మం ఖిల్లా ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి రోప్ వే మంజూరు చేసుకున్నట్లు, ప్రతిరోజు ఖిల్లా నుండి పట్టణ ప్రాంతాన్ని సందర్శించే విధంగా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి అన్నారు. కుటుంబ సభ్యులు ఏ జబ్బులకు గురికాకుండా ఉండాలంటే పరిశుభ్రంగా ఉంచాలని, దీనిపై మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఇంకా శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఖమ్మం పట్టణం ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి తెలిపారు. పట్టణీకరణ బాగా జరుగుతుందని, గ్రామీణ ప్రజలు బ్రతుకుదెరువు కోసం, వైద్యం, సౌకర్యాల కోసం పట్టణాలకు వస్తున్నారని, ప్రతి సంవత్సరం పట్టణ జనాభా పెరుగుతుందని మంత్రి తెలిపారు. మునిసిపల్ కార్పొరేషన్ బాధ్యతగా, భవిష్యత్ తరాలకు వీలుగా మాస్టర్ ప్లాన్ చేపట్టాలని, క్రమపద్ధతిలో పట్టణాల అభివృద్ధి చేపట్టాలని, లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. మురికికూపంగా ఉన్న ఖమ్మం ఇప్పుడిప్పుడే తేరుకుంటుందని, అభివృద్ధికి నిధులు, ప్రజల సహకారం కావాలని మంత్రి అన్నారు. నష్ట పోయే ప్రజలకు అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని మంత్రి తెలిపారు. ఇటీవలి వరదల్లో సర్వం కోల్పోయి, నరకయాతన అనుభవించి, కట్టుబట్టలతో ప్రజలు వచ్చినప్పుడు చాలా బాధ కలిగినట్లు మంత్రి అన్నారు. మనం చేసిన కర్మలతోనే ఈ పరిస్థితి వచ్చినట్లు, నాలాలు, అలుగులు పూడ్చామని, అన్నిటిపై కట్టడాలు కట్టి, నీరు పోకుండా చేస్తే, నీరు మన ఇండ్లలోకి వచ్చిందని అన్నారు. రోడ్ల విస్తరణ, కాల్వలు త్రవ్విన భవిష్యత్ కోసం చేపడతామని, ప్రజల సౌకర్యాలు, సంతోషానికి కృషి చేస్తామని మంత్రి అన్నారు. పోలీసులు లా అండ్ ఆర్డర్ నిర్భీతిగా, నిక్కచ్చిగా చేపట్టాల ని, డ్రగ్స్, గంజాయిపై పకడ్బందీ నియంత్ర ణ చేయాలని మంత్రి అన్నారు. ఉన్నతాధికారులు వారానికి ఒకసారి సమావేశమై, జిల్లాలో సమస్యలు, చేపట్టాల్సిన పనుల గురించి చర్చించుకుని, అభివృద్ధి, సంక్షేమం కొరకు ఏం చేయాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, జిల్లా సస్యశ్యామలంగా, అన్ని వర్గాల వారు అన్నదమ్ముల్లా కలిసి వుండేలా తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 50 శాతానికి ఎక్కువ జనాభా పట్టణాల్లో నివసిస్తుందని అన్నారు. జిల్లాలో సర్వే పూర్తి చేసుకున్నట్లు, జనాభా 27 లక్షలు ఉండగా, కార్పొరేషన్ జనాభా సుమారు ఆరున్నర నుండి ఏడు లక్షల వరకు ఉంటుందని అన్నారు. ప్రణాళికాబద్ధంగా మాస్టర్ ప్లాన్ ఏర్పరచుకొని, పట్టణాల అభివృద్ధి చేయాలని, రోడ్లు, వీధి వ్యాపారులు, వసతులు, గ్రీన్ స్పేస్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పట్టణంలో ప్రతి సౌకర్యం అద్భుతంగా అందించాలని, ఆసుపత్రుల్లో చికిత్స, డాక్టర్ల వ్యవహారశైలి, అందుబాటులో మందులు, రోగులకు సేవలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, టీచర్ల హాజరు అన్ని అంశాలపై దృష్టి పెట్టామన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కుపై దృష్టి పెట్టి, ప్రజలు సందర్శించేలా ప్రణాళిక చేపట్టామన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సెంట్రలైజ్ కిచెన్ పెట్టి, నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు చేపట్టామని, 12 పాఠశాలల్లో వుయ్ కెన్ లర్న్ కార్యక్రమం చేపట్టి మన పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పడానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక చేశామన్నారు. ఒక పెద్ద ప్రణాళిక పెట్టుకున్నప్పుడు, చిన్న చిన్న అంశాలపై దృష్టి పెట్టే అవసరం ఉంటుందని, అటువంటి దూరదృష్టి, ఆలోచనతో మంత్రివర్యులు మార్గదర్శనం చేస్తున్నారని అన్నారు. ఇది అండర్ బ్రిడ్జి ప్రారంభం అయినా, ఎంతో అవస్థలు పడుతున్న ప్రజల అవసరాలు తీర్చడానికి పెట్టుకున్న కార్యక్రమం అని అన్నారు. నిజంగా అవసరం ఎక్కడ ఉందో గమనించి పెట్టుకున్న అద్భుతమైన ప్రక్రియ అని, ఇంకా అవసరాలు త్వరలోనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు కన్నం వైష్ణవి, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ఏసి బస్సులో బేసిక్ టికెట్ చార్జీ పై 10శాతం సబ్సిడీ

- టీఎస్ ఆర్టీసీ ఖమ్మం రీజియన్




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అన్ని ఏసి బస్సులో బేసిక్ టికెట్ చార్జీ పై 10శాతం సబ్సిడీని ప్రకటించడం జరిగింది. ఈ ఆఫర్ ఏసీ స్లీపర్ మరియు రాజధాని బస్సులలో ఈనెల 31 వరకు ఈ ప్రత్యేకమైన ఆఫర్ వర్తించనుంది. ఖమ్మం నుండి హైదరాబాద్ కు 23 ఏసీ బస్సులు నడుపుతుండగా ఇంతకుముందు 490 రూపాయలు ఛార్జింగ్ ఉండగా 10శాతం రాయితీతో 450 రూపాయలతో ప్రయాణం చేయవచ్చు, అదేవిధంగా ఖమ్మం నుండి విశాఖపట్నం1 బస్సు నడుపుతుండగా 1020 రూపాయలు ఛార్జింగ్ ఉండగా ఇప్పుడు 930 ఛార్జ్ చేయపడుతుంది. సత్తుపల్లి నుండి బిహెచ్ఇఎల్ కు 3 ఏసీ బస్సులు నడుపుతుండగా 730 రూపాయలు కి 670 ఛార్జ్ తో ప్రయాణించవచ్చు భద్రాచలం నుండి హైదరాబాదుకు 5 బస్సులు నడుపుతుండగా 770 రూపాయలు కి 700 ఛార్జ్ తో ప్రయాణించవచ్చు. మరియు పాల్వంచ నుండి మియాపూర్ని 2 ఏసీ బస్సులు నడుపుతుండగా 770 రూపాయలు కి 710 ఛార్జ్ తో ప్రయాణించవచ్చు. ఈ ఆఫర్ ను ఉపయోగించి పైన తెలుపబడిన బస్సులలో 10శాతం తగ్గింపు టికెట్ చార్జితో సౌకర్యవంతమైన ప్రయాణం చేయగలరు. ఈ తగ్గింపు తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ఏసీ బస్సుల ద్వారా అందుబాటులో ఉన్న అన్ని రూట్లలో వర్తించబడుతుంది. ఈ అవకాశాన్ని ప్రయాణికుల సద్వినియోగం చేసుకోగలరు. సీట్ల బుకింగ్ కొరకు ఆర్టీసీ వెబ్సైట్ www.tgsrtcbus.in సంప్రదించాలని రీజినల్ మేనేజర్, ఖమ్మం రీజియన్ తెలిపారు.

# ఆటో కార్మికుల సమ్మె కు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శనివారం ఆటో కార్మికులు చేపట్టిన ఆటో కార్మికుల బందుకు బి ఆర్ ఎస్ దుమ్ముగూడెం మండల కమిటీ సంఘీభావంగా మద్దతు తెలిపింది..ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కన్వీనర్ కణితి.రాముడు, కో కన్వీనర్ ఎమ్ డి . జానీ పాషా లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో నాయకులు దామెర్ల.శ్రీనివాస్, వాగే కృష్ణ, జిలకర.గంగరాజు,ఆటో యూనియన్ నాయకులు కొమరం లింగరాజు, అజీమ్, దేగల.చంటి,జల్లరపు.రమేష్,మట్ట జోగయ్య,జలగం కొల్లు,శ్రీనివాస్ గౌడ్,నాగేశ్వరావు,పసుపులేటి రవి.తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్ల లాఠీ చార్జిని ఖండించండి : సిపిఎం



**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్**

రైతులపై టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్ల, లాఠీ చార్జీలను ఖండించాలని కోరుతూ ఈరోజు సిపిఎం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నల్లగుడ్డతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఢిల్లీ శంభు సరిహద్దుల్లో రైతులపై బిజెపి ప్రభుత్వ ఉక్కు పాదం టియర్ గ్యాస్ లాఠీచార్జి చేయడం అదేవిధంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో రైతుల్ని నోరు మెదపనివ్వకుండా వారి ఉద్యమాన్ని ఉక్కు పాదంతో పోలీసు బలగాలతో అనిచి వేస్తున్నాయి కనీసం పంటలకు మద్దతు ధర తోపాటు అనేక రైతు సమస్యలపై పోరుబాట పట్టిన రైతులపై ఢిల్లీ సరిహద్దుల్లో రైతులను అడ్డగించి అరెస్టులు చేసి కొంతమంది జైల్లో పెట్టారు మరి కొంతమందిపై టియర్ గ్యాస్ ప్రయోగం రబ్బర్ బుల్లెట్లతో దాడి. లాఠీ చార్జి చేసి రైతుల ఆందోళన చేస్తున్న ప్రాంతాన్ని రక్త మయం చేశారు. ఈ దాడిని ఖండిస్తూ రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మెరుగు సత్యనారాయణ, త్రీ టౌన్ నాయకులు వజనేపల్లి శ్రీనివాసరావు, ఎస్ కే సైదులు, బండారు వీరబాబు, ఎస్ కే ఇమామ్, శీలం వీరబాబు, వేల్పుల నాగేశ్వరరావు, పోతురాజు జార్జి, రంగు హనుమంత చారి, ఎస్కే మస్తాన్, సారంగి పాపారావు, బండారు సునీత తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ (కలెక్టరేట్) ఉద్యోగుల సౌకర్యార్థం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ప్రథమ చికిత్స కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ లో పనిచేయుచున్న వివిధ శాఖల ఉద్యోగుల కొరకు ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటుచేసినట్లు, చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వస్తే, ఇట్టి ప్రథమ చికిత్స కేంద్ర సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. డి. కళావతి బాయి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, అన్ని విభాగాల ప్రోగ్రామ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయి డాటా సేకరణలో పొరపాట్లు జరగొద్దు...

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**





ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా క్షేత్ర స్థాయి డాటా సేకరణలో పొరపాట్లకు తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్లు, ఎంపిడివో లు, ఎంపీవోలు, మునిసిపల్ కమిషనర్ లకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ఒక బృహత్తర కార్యక్రమమని, తరతరాలుగా కుటుంబంలో మార్పు తెచ్చే కార్యక్రమమని అన్నారు. రొటీన్ కార్యక్రమంలా భావన వద్దని, ఒక పేదవారికి శాశ్వత ఇంటి హక్కు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుటుంబం బిపిఎల్ కేటగిరి కి చెందినదై ఉండాలని, లబ్దిదారు స్వంత స్థలం కానీ, ప్రభుత్వం అందించిన స్థలం కానీ కల్గి ఉండాలన్నారు. లబ్దిదారు సదరు గ్రామం, యుఎల్బి లో నివాసం కల్గి ఉండాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల్లో సూచించిన మార్గదర్శకాల మేరకు ప్రాధాన్యత క్రమం చూపాలన్నారు. పేర్లు, ఇంటి నెంబర్లు, డాక్యుమెంట్ల నమోదులో స్పెల్లింగ్ తప్పులు దొర్లకుండా ఖచ్చితమైన డాటా పొందుపర్చా లన్నారు. ఏ ఏ ఆధారాలు తనిఖీ చేయాలో, ఏవి పొందుపర్చాలో పూర్తి అవగాహన ఉండాలన్నారు. దరఖాస్తుదారులకు ముందస్తుగా సమాచారం ఇచ్చి, ఏ ఏ వివరాలు, ఆధారాలు సిద్ధంగా ఉంచుకోవాలో అవగా హన కల్పించాలని అన్నారు. గ్రామ పంచా యతీ, వార్డు కార్యాలయాల్లో ఇట్టి ఫ్లెక్సీలు ప్రదర్శించాలన్నారు. ముందస్తుగా రోజువారి, వారం వారి షెడ్యూల్ రూపొందించి, విస్తృత ప్రచారం చేయాలని ప్రజల్లో షెడ్యూల్ చేరుకునేలా చూడాలని అన్నారు. ప్రతి రోజు కనీసం 30 దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యే లా లక్ష్యం పెట్టుకోవాలని, ఈ దిశగా లక్ష్య సాధనకు కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో నెట్ వర్క్ బాగా ఉన్న సర్వీస్ ప్రొవైడర్‌ను ఎంచుకొని, నెట్ వర్క్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్ష్యాలను ప్రతిరోజూ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ అన్నా రు. శిక్షణ పొందిన మండల అధికారులు, వెంటనే తమ తమ మండలాలకు చేరుకొని క్షేత్ర స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలని, క్షేత్ర స్థాయి దరఖాస్తుల పరిశీలన శనివారం నుండే ప్రారంభం అవ్వాలని కలెక్టర్ తెలిపారు. శిక్షణలో ఇడిఎం దుర్గాప్రసాద్, యాప్ ఇన్‌స్టలేషన్, యాప్ ఉపయోగ విధానం, లైవ్ ఉదాహరణ లతో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో రాజేశ్వరి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఆర్డీవోలు నర్సింహారావు, ఎల్. రాజేందర్, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, తహశీల్దార్లు, ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీవోలు, అధికారులు పాల్గొన్నారు.

# రైతులందరికీ ఉత్తుత్తి రుణమాఫీ కాదు...

- **షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి**
- **సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**





రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు మాటల యుద్ధం తప్ప ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కరించే ప్రయత్నం జరగడం లేదు. ప్రజల్లో తమ సమస్యల పట్ల చర్చించుకుని పోరాటం చేయడం ద్వారానే సమస్యలు పరి ష్కారం అవుతాయి తప్ప మరో మార్గం లేదని నిస్వార్థంగా ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించేది కమ్యూనిస్టులు మాత్రమే అని ప్రజలకు గుర్తిస్తున్నారని ఎర్రజెండాకు ఆదరణ పెరుగుతోందని మల్లారం గ్రామంలో జరిగిన మధీర డివిజన్ మహాసభలో తమ్మినేని వీరభద్రం తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు లెక్కలేనని హామీలు ఇచ్చి ఇప్పుడు హామీలను మరచి పనిచేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఎర్రజెండా ఉద్యమిస్తుంది కార్మిక యువత రైతాంగం మహిళా సమస్యల పై ఉద్యమాలకు సిపిఎం పార్టీ శ్రీకారం చుట్టిందని రానున్న కాలంలో కమ్యూనిస్టుల పై బాధ్యత పెరుగుతుందని అందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## స్వతంత్ర సమరయోధురాలు మృతి...

- **నివాళులర్పించిన పలువురు నాయకులు, పాత్రికేయులు**

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**



మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన స్వతంత్ర సమర యోధురాలు అంబటి అన్నపూర్ణమ్మ (93) కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు.సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,మండల నాయకులు తమ్మినేని కోటేశ్వరరావు మద్దులపల్లిలో అన్నపూర్ణమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలికి ఆరుగురు కుమార్తెలు,కుమారుడు ఉన్నారు. అన్నపూర్ణమ్మ మృతదేహాన్ని సందర్శించిన నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు,సప్పిడి ప్రభాకర్,గురుమూర్తి,సీపీఎం నాయకులు జక్కంపూడి కృష్ణ,పెంట్యాల నాగేశ్వరరావు,సీనియర్ పాత్రికేయులు తాళ్లూరి మురళీకృష్ణ,సాగర్,మురారి,సతకోటి రవి కుమార్,వేగినాటి చిన్న,రంగారావు, బీఆర్ఎస్ నాయకులు నల్లపునేని భాస్కర్ రావు,రమణయ్య తదితరులు ఉన్నారు.

# కంప్యూటర్‌కు ధీటుగా ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్‌కు అవకాశాలు గుండాల కృష్ణ






- యస్.బి.ఐ.టి. లో ఘనంగా ఈ.సి.ఈ. మరియు ఈ. ఈ.ఈ. స్వాగత వేడుకలు
- ఆనందోత్సహాల మధ్య నూతన విద్యార్థులకు ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

పెరుగుతున్న కంప్యూటర్ సైన్స్ కోర్సుల ఆదరణ తో రానున్న రోజులలో ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విపరీతమైన కొరత ఏర్పడే అవకాశం ఉందని తద్వారా నైపుణ్యం కలిగిన ఈ.సి.ఈ. మరియు ఈ.ఈ.ఈ. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉన్నట్లు యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన స్వాగత వేడుకలకు ముఖ్య అతిధిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోబోటిక్స్, డ్రైవర్స్ కార్ మరియు పారిశ్రామిక రంగాలలో కంప్యూటర్ సైన్స్‌కు ధీటుగా ఎలక్ట్రికల్ విద్యార్థులకు మంచి ఆదరణ లభిస్తుందని వారికి సూచించారు. ప్రభుత్వరంగ సంస్థలలో ప్రత్యేకించి జెన్కో, ట్రాన్స్కో, బి.హెచ్.ఈ.యల్, మరియు ఇతర రంగాలలో మెరుగైన ఉద్యోగ అవకాశాలతో పాటు కంప్యూటర్ సైన్స్ సంబంధిత కోర్సులను నేర్చుకోవడం ద్వారా రెండు విధాల ఎలక్ట్రికల్ విద్యార్థులకు ఉపాధి సులభతరం అవుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. జర్మనీ, కొరియా మరియు జపాన్ వంటి దేశాలలో కూడా విపరీతమైన డిమాండ్ కలిగిన ఏకైక కోర్సు ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ అని వారు అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రానిక్స్ రంగాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సు అనుసంధానం చేయడం ద్వారా రోబోటిక్స్ మరియు ఎంబెడెడ్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన కోర్సులతో మెడికల్ రోబోటిక్స్, రోబోటిక్స్ సర్జరీలు వంటివి ఆవిష్కరించగలిగామని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. వి.ఎల్.యస్.ఐ., మరియు ఎంబెడెడ్ సిస్టమ్స్ వంటి కోర్సులపై విద్యార్థులు దృష్టి సారించాలని వారు అభిప్రాయపడ్డారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్యాలతో నూతన విద్యార్థులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఈ.సి.ఈ. మరియు ఈ.ఈ. ఈ. విభాగ అధిపతులు డా? అమిత్ బింధాజ్, డా? టి. చరణ్ సింగ్ మరియు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు. డా? యన్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నిరుపేద మహిళకు అండగా బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి

దుమ్ముగూడెం కెరటం న్యూస్



దుమ్ముగూడెం మండలం పెద్ద ఆర్లగూడెం గ్రామం అతి నిరుపేద కుటుంబానికి చెందిన కొర్స భద్రమ్మ గత కొంతకాలంగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతుంది.తరచు అనారోగ్యంతో బాధపడుతున్నది గమనించిన కుటుంబ సభ్యులు వైద్యుడిని సంప్రదించగా వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి లివర్ సంబంధిత వ్యాధిగా నిర్ధారించారు.భద్రమ్మకు కంపెన్సేటెడ్ లివర్ లిమోసిస్,మైల్డ్ అనేమి యా,హైపోకలేమియా, కామెర్లు ఉండటం వల్ల లివర్ నీరుతో ఉబ్బి పోతుంది.ప్రతి 15 రోజులకు ఒకసారి సుమారు 10 వేల రూపాయల ఇంజెక్షన్ వేయించుకోవాలి.మందులు వాడాలి.మందులతో పూర్తిగా నయం కాదు కనుక తప్పనిసరిగా శస్త్ర చికిత్స విధానంతో కాలేయ మార్పిడి చేయాల్సిన అవసరం ఉంద ని వైద్యులు సూచించారు. దీనికి గాను 40 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యు లు తెలిపారు. రెక్క ఆడితే గాని డొక్కా ఆడని కోర్స భద్రమ్మ కుటుంబం దిక్కుతోచని స్థితిలో దాతల చేయూత కోసం ఎదురు చూస్తుది. భద్రమ్మ పరిస్థితిని తెలుసుకున్న బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు భద్రమను పరామర్శించి ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం వారి గౌరవ సభ్యులందరి తరపున ఒక 2000/-రూ చిరుసాయంగా అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా బిఎల్ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామల రవివర్మ మాట్లాడుతూ దాతల పెద్ద మనసుతో సాయం అ నుంచి భద్రమ్మ ప్రాణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సేవా కార్యక్రమంలో బిఎల్ఏ కార్యనిర్వాక సభ్యులు కొర్స నర్సింహారావు (మాజీ ఉపసర్పంచ్),శ్యామల ప్రమీల, శివ వెంకటేష్,సుమంత్, బాధిత కుటుంబ సభ్యులు,గ్రామస్థులు రమణ తదితరులు పాల్గొన్నారు. సాయం చేయదలచిన దాతలు ఫోన్ పే,గూగుల్ పే నెం: (శ్యామల రవివర్మ బిఎల్ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు) 9390918358 కి పంపాలని విజ్ఞప్తి చేశారు.

# భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుని విమర్శించే అర్హత ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావులకు లేదు

దుమ్ముగూడెం కెరటం న్యూస్



భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని విమర్శించే అర్హత ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావులకు లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు( అబ్బులు ) విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా దుమ్ముగూడెం మండల లక్ష్మీనగరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం మార్కెట్ కమిటీ ఛైర్మన్ తెల్లం సీతమ్మ హాజరవ్వగా లంక శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కు రెవిన్యూ మంత్రి వర్యులు పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి ల నాయకత్వంలో తెలంగా ణ రాష్ట్రంలో చేపట్టిన పథకాలనువివరించారు.

# దుమ్ముగూడెం మండలంలో ఘనంగా సీఎం కప్ క్రీడలు ప్రారంభం

- రేగుబల్లి 1 ఆశ్రమ పాఠశాలలో క్రీడలను ప్రారంభించిన ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సావిత్రి



దుమ్ముగూడెం కెరటం న్యూస్

దుమ్ముగూడెం మండలంలో పలు పాఠశాలలో సీఎం సి యం కప్ 2024 శనివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. కే రేగుబల్లి 1 ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జరిగిన లక్ష్మీనగరం గ్రామపంచాయతీ క్రీడలను కే రేగుపల్లి 1 బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సావిత్రి ఏకలవ్య పాఠశాల వైస్ ప్రిన్సిపల్ నీరజ్ యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సావిత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామస్థాయి ఈ క్రీడలలో విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి క్రీడలలో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ క్రీడలలో భాగంగా వాలీబాల్ కబడ్డీ కోకో అథ్లెటిక్స్ విభాగాలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల సెలెక్షన్స్ జరిగింది. ఈ కార్యక్రమంలో రేగుబల్లి 1 బాలికల ఆశ్రమం పాఠశాల, ఏకలవ్య పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా కోయ నర్సాపురం గ్రామపంచాయతీలో క్రీడలను పంచాయతీ కార్యదర్శి మై రూన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లూరి జయ బాబులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ పెద్దలు కొర్స గంగరాజు, తెల్లం రామకృష్ణ, తెల్లం రాజేష్, నూప వెంకటేష్, రాజబాబు, సోందె రమేష్, నూప రమేష్ తదితరులు పాల్గొన్నారు.. గ్రామస్థాయి క్రీడలలో క్రీడాకారులు ఈనెల 10, 11, 12 తేదీలలో మండల స్థాయి క్రీడలలో పాల్గొంటారు ఈరోజు ఈ క్రీడలన్నిటికీ రేగుబల్లి పీడీ ఎం వెంకటేశ్వర్లు పిఈటి కే పార్వతి లు రెఫరీలుగా వ్యవహరించారు.

## నర్సాపురం పాఠశాల విద్యార్థులకు సాయంత్రపు సమయంలో బస్సును ఏర్పాటు చేయాలని బిఎస్‌పి ఆధ్వర్యంలో ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం



దుమ్ముగూడెం కెరటం న్యూస్

దుమ్ముగూడెం మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సాయంత్రపు వేళ బస్సు ని ఏర్పాటు చేయాలని బహుజన సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల ఇన్చార్జ్ కొప్పుల నారాయణ ఆధ్వర్యంలో భద్రాచలం ఆర్టీసీ సూపరిండెంట్‌కి వినతి పత్రం అందజేసారు ఈ సందర్భంగా కొప్పుల నారాయణ మాట్లాడుతూ గత ఐదు రోజులుగా నరసాపురం విద్యార్థులకు బస్సు సౌకర్యం లేని కారణంగా బహుజన వర్గాల బిడ్డలైన విద్యార్థులు పాఠశాలకు వచ్చి వెళ్లే సందర్భంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు బస్సు లేని కారణంగా ఆటో ఎక్కుతూ ఆర్థికంగా నష్టపోతున్నారనీ ప్రమాదకర ప్రయాణాలను కొనసాగిస్తున్నారని అన్నారు.